సూర్య 18 వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 19, నవంబర్ 2024 పేజీలు - 8

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-3 పరీక్షలు



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

గ్రూప్- 3 పరీక్షలలో భాగంగా సోమవారం నిర్వహించిన గ్రూప్ -3 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ, మిర్యాలగూడ రెండు పట్టణాలలో కలుపుకొని 88 పరీక్ష కేంద్రాలకు 28,353 మంది అభ్యర్థులను కేటాయించగా, సోమవారం నాటి పరీక్షకు 15257 మంది అభ్యర్థులు హాజరయ్యారని, 1396 మంది గైర్హాజరయ్యారని, హాజరైన వారి శాతం 53.81గా నమోదైనట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బీసీల హక్కుల పరిరక్షణకే బీసీ కమిషన్

## రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్





ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

సమాజంలో వెనకబడిన బలహీనవర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లాలో వెనుకబడిన తరగతుల సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన స్థితిగతులు, వెనుకబాటుతనం, వారికి కల్పించాల్సిన అవకాశాలు తదితర అంశాలపై అధ్యయనం నిమిత్తం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయావరణలోని ఉదయాదిత్య భవన్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టింది. ఇందులో భాగంగా వివిధ కుల సంఘాలు, వ్యక్తులు, సంస్థలతో విజ్ఞాపనాలను స్వీకరించిన అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల పరిస్థితులను తెలుసుకొని వారి హక్కుల రక్షణ కోసం కృషి చేసేందుకు రాష్ట్ర బీసీ కమిషన్ బహిరంగ విచారణలు నిర్వహిస్తున్నదని, ఇప్పటివరకు 5 విచారణలు పూర్తి చేయగా, ఇది 6 వ దని అన్నారు. ఈ నెల 26 వరకు కమిషన్ బహిరంగ విచారణలు ఆయా జిల్లాల్లో కొనసాగుతాయని చెప్పారు. బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ కమిషన్ పనిచేస్తుందని, బిసి కమిషన్ ఈ విషయంలో ముక్కుసూటిగా వ్యవహరిస్తుందని, బీసీలపై ఎక్కడైనా దాడులు జరిగినట్లయితే చర్య తీసుకునేందుకైనా బీసీ కమిషన్ వెనకాడదని తెలిపారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న సమగ్ర కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయం అని, దీనివల్ల రాష్ట్రంలో జనాభాలో బిసిలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో కోటి 15 లక్షల పైచిలుకు కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించడం జరిగిందని, ఇందులో 87,000 మంది ఎన్యుమరేటర్లు ఇప్పటివరకు ఇండ్లకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తున్నారని, సమగ్ర కుటుంబ సర్వే వివరాలు పూర్తిగా పబ్లిక్ డొమైన్‌లో పెట్టడం జరుగుతుందని చెప్పారు. అయితే ఈ సర్వేపై కొందరు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని, సమాజంలో వెనుకబడి, బలహీనంగా ఉన్న వారు ఎంత మందో తెలిస్తే మంచి అవకాశాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. సమాజంలో బలహీనంగా ఉన్న వారి అభివృద్ధి కోరుకునే వారికి అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70% సర్వే పూర్తయిందని, నల్గొండ జిల్లాలో 5 లక్షల 4542 మంది కుటుంబాలకు గాను ఇప్పటివరకు 4 లక్షల ఇరవై వేల 954 కుటుంబాలను సర్వే చేసి 84% సర్వే పూర్తి చేయడం పట్ల ఆయన అభినందించారు. అదేవిధంగా యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో సైతం సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయా జిల్లాల యంత్రాంగాలను అభినందించారు. సోమవారం నిర్వహించిన బహిరంగ విచారణ సందర్భంగా విశ్వకర్మ ,బ్రాహ్మణ, పూసల, రజక, కుమ్మర, కమ్మరి ,ఉప్పర అన్ని కుల సంఘాలు మజిలీస్, జమైతే ఇస్లాం ఇతర సంఘాల వారు వచ్చి వారి బాధలను, వారి కోరికలను విన్నవించుకున్నారని, రెండు సంవత్సరాల తొమ్మిది నెలల కాల పరిమితిలో బీసీ కమిషన్ బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. బీసీలకు జనాభా పరంగా రిజర్వేషన్లు కల్పించాలని, మిగతా 3లో

## ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం చివరికించే వరకు కొనుగోలు చేస్తామని జిల్లా వ్యాప్తంగా లక్ష పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తయిందని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ధాన్యం నిలువలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మిగతా 2లో

## గ్రీవెన్స్ డేతో బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు

### - జిల్లా పోలీసు కార్యాలయంలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



నల్గొండ జిల్లా బ్యూరో

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 32 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# అండెం కొండల్ రెడ్డికి నివాళులర్పించిన మంత్రి



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి తండ్రి అండెం కొండల్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా గుండాల మండలం నూనె గూడెం గ్రామంలో కొండల్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



గుండాల మండలంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంల కార్తీక మాసాన్నిపురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని వాసవి గార్డెన్లో ఏర్పాటుచేసిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు పండితులు ఉప్పల రమేష్ శర్మ అనిల్ శర్మలు వేదమంత్రాలతో మేళతాళాలతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా మండలం మొత్తం గ్రామాల్లో ఉన్న ఆర్యవైశ్యులు ఇంత మంచి కార్యక్రమం చేసుకోవడం దీంతోపాటు ఈ కలయిక ఎంతో పవిత్రమని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకున్నట్లయితే అన్ని రకాల ఐక్యత ఏర్పడుతుందని ఒక రోజు కార్యక్రమం ఎంతో ఆనందంగా చేసుకున్నందుకు సంఘాన్ని సంఘ సభ్యులను అభినందిస్తున్నామన్నారు. అనంతరం వనభోజనాలు ఏర్పాటు చేసి కార్యక్రమం ముగించారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి నాగరాజు, గట్టు సత్యనారాయణ, బుక్క కృష్ణమూర్తి, స్వామి, శెట్టి శ్రీనివాస్, ఇమ్మడి దశరథ, గుజ్జ దశరథ, సతీష్, లింగమూర్తి, లింగయ్య, బుక్క కృష్ణ, బుక్క చంద్రశేఖర్, సంతోష్, వెంకటేష్, తాళం యాదగిరి, ఉమ్మడి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ రానున్న మరో మూడు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు పూర్తయితాయని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 130 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించాలని ఆయన తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలు చివరి గింజదాకా కొనుగోలు చేసి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.కాగా జిల్లా వ్యాప్తంగా కులగణన సర్వే వేగవంతంగా పూర్తవుతుందని ఇప్పటివరకు 69 శాతం పూర్తి చేసామని ఆయన అన్నారు. సర్వే త్వరగా పూర్తి చేసే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. అధికారులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు .ముందస్తుగా తమకు సంబంధించిన ఆధార్ కార్డు రేషన్ కార్డ్ , ధరణి పాస్ పుస్తకాలను దగ్గర ఉంచుకోవాలని ఆయన కోరారు .తద్వారా సర్వే వేగవంతమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేందర్ రెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఎంపీఓ మజిద్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, ఏఎస్ఓ శ్రావణి, సీఈవో బాల్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

### నల్లగొండ జిల్లాలో 23న జరిగే

# మాదిగల ఆత్మీయ సమ్మేళనం సదస్సు జయప్రదం చేయండి



దామరచర్ల, మేజర్న్యూస్ : దామరచర్ల మండల కేంద్రంలో మాదిగ సోదరుల ఆత్మీయ సమ్మేళన సన్నాక సదస్సు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దైద సత్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పాల్గొని మాట్లాడారు ఈ నెల 23వ తారీకున నల్లగొండ జిల్లా నల్లగొండలో జరుగు మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సును ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పుకొట్టటానికి మాదిగలంతా ఐక్యంగా పార్టీలకతీతంగా పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సందాల మధు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి కోట చంద్రబాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు సందాల సదానందం, ఆకారపు గోపాల్, కొమ్ము దాసు, వట్టపు ఆశీర్వాదం, గద్దల కాశయ్య, ఆలంపల్లి వసంత, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, పోలపల్లి గోపయ్య గారు, సందాల బాబు గారు, పరంగి సురేష్, సందాల బాలకృష్ణ కోట ప్రసాదు, చంటి వెంకటేశ్వర్లు, కోట నడిపి సైదులు కలమెల నాగయ్య, ప్రతాప్, బలుగూరి పౌలు, డీఎస్పీ మండల నాయకులు మల్లికార్జున మహారాజ్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మంద ఆంజనేయులు, కోట శేఖర్, పొట్ట పాకు సైదులు, నల్లి నాగరాజు, రాపోలు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ భారీ బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ



మునగాల, మేజర్న్యూస్ : మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా నల్గొండ పట్టణంలో డిసెంబర్ 30న నిర్వహించే భారీ బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 30న నల్లగొండ పట్టణంలో మధ్యాహ్నం 2 గంటలకు సిపిఐ పార్టీ భారీ ర్యాలీ ప్రదర్శన, 3 గంటలకు ఎన్.జి. కాలేజీలో భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, రాములు శ్రీనివాస్, ధనుంజయనాయుడు, వెంకటేశ్వర్లు, లతీఫ్, మల్లేశ్వరి, చిల్లంచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిర మహిళా శక్తి తెలంగాణ సంబరాలు భాగంగా

# సంఘాలలో లేని మహిళల డేటా సేకరిస్తున్న వివోఏ కోట నాగేష్



దామరచర్ల, మేజర్న్యూస్ : దామరచర్ల మండలం మహిళా సమైక్య పరిధిలో ఇర్కిగూడెం గ్రామంలో ఇర్కిగూడెం సంఘ బంధం 2 పరిధిలో సంఘాలలో లేని మహిళలను డేటా సేకరిస్తూ వారిని ఆర్థికంగా బలపడటానికి వారు స్వంత వ్యాపారం పెట్టుకోవడా నికి శ్రీనిధి బ్యాంకు లింకేజీ ద్వారా లోన్లు ఇప్పించి వారి కుటుంబ ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్న ఇర్కిగూడెం గ్రామ వివోఏ కోట నాగేష్

# శాంతి భద్రతల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

### చింతపల్లి ఎస్ఐ భీమనమోని యాదయ్య

### రెండు లక్షల రూపాయలతో ఏర్పాటు



చింతపల్లి, మేజర్న్యూస్ : ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని చింతపెల్లి ఎస్ఐ బి.యాదయ్య అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని చాకలి శేరిపల్లి గ్రామంలో గ్రామ ప్రజలు, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ప్రారంభోత్సవం చేశారు. గ్రామానికి వచ్చిన ఎస్ని గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువజన నాయకులు తదితరులు ఉన్నారు. దాతల సహకారంతో సుమారు రెండు లక్షల రూపాయలతో గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుప్పాల బాలయ్య, బోల్లగొని. మల్లయ్య, బోల్లగోని బుచ్చయ్య, బోల్లగొని జంగయ్య, మామిడి అంజయ్య, మామిడి ముత్యాలు, ముచ్చర్ల మల్లయ్య, మాచర్ల శ్రీశైలం, పగడాల నరసింహా, ఉడతల శ్రీను, ఆకుల శీను, కేసగోని వెంకటేష్, వడ్డేపల్లి వెంకటయ్య, పుప్పాల జగదీష్, బూడిద శ్రీశైలం, ఆకుల జగదీష్, ముచర్ల మహేష్, వడ్డేపల్లి పరమేష్, జూన్కుట్ల భాష, పగడా రమేష్, మద్దెల నరసింహా, కేశగొని నరసింహా, మేడపు రామస్వామి, పగడాల శంకర్, బూడిద చింటూ తదితరులు ఉన్నారు.

# సీపీఐ(ఎం)చింతపల్లి మండల కార్యదర్శిగా వుండుగుంట్ల రాములు

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

### జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం




చింతపల్లి, మేజర్‌న్యూస్ : సీపీఐ(ఎం) చింతపల్లి మండల కార్యదర్శిగా కుర్మపల్లి గ్రామానికి చెందిన వుండుగుంట్ల రాములు సోమవారం జరిగిన పార్టీ మండల మహాసభలో ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నాటి తెలంగాణ సాయుధ పోరాట వారసుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని అనగా రిన వర్గాల కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అనగారిన వర్గాల హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కార కోసం, ప్రజలందరికీ న్యాయం జరగాలని, త్యాగాలు చేసి అమరులైన అమరవీ రుల స్ఫూర్తితో ఉద్యమాలకు ఆకర్షితులై చిన్న నాటి నుండి పోరాటాలలో పాల్గొంటున్నామని ఆయన తెలిపారు. అనంతరం మండల కార్యదర్శి వుండుగుంట్ల రాములు మాట్లాడుతూ మండలంలోని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందడం కోసం, ప్రజల అందరితో కలిసి ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల అప్పుడు ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వాలు హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయ కులు కంబాలపల్లి ఆనంద్, మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య, ఎండి. సర్దార్, ఆరెకంటి పెద్దయ్య, కడారి బాలయ్య, పోలోజు బ్రహ్మం, చలి చీమల కోటేష్, శిరసవాడ శీను, బచ్చవోని. వెంకటయ్య, కడారి కృష్ణయ్య, దండేటికార్ ఈశ్వర్ జి తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభకార్యాలలో పాల్గొన్న కొండూరు పవన్ కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేశ్వర్ నగర్‌లో వివిధ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ఆశీర్వ దించారు. మాల్ మార్కెట్‌కి చెందిన వ్యాపారస్తుడు కోమిటి శెట్టి రాధా - కుమార్ కుమారుడు ప్రవీణ్-నికిత వివాహ కార్యక్ర మంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా గోడకొండ్ల గ్రామానికి చెందిన పోలేపల్లి లక్ష్మయ్య కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఊరే లక్ష్మణ్, అంగరేకుల గోపాల్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోలేపల్లి నరేష్, పోల అశోక్, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

# బీసీల హక్కుల పరిరక్షణకే బీసీ కమిషన్

*(మొదటిపేజీ తరువాయి)*

క్రిమిలేయర్ తొలగించాలని, ప్రమోషన్లలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, నాయి బ్రాహ్మణులను ఆలయాలలో ఉద్యోగులుగా గుర్తించాలని, బేస్తలను బీసీ ఏ నుండి ఎస్టీకి మార్చాలని, కుమ్మరులకు చెరువు మట్టిని ఉచితంగా ఇవ్వాలని, ముదిరాజులు, కుమ్మరి, బట్రాజ్ తదితర కులాలను బీసీడీ నుండి ఏకి మార్చాలని, రజకులను ఎస్సీలుగా గుర్తిం చాలని, పిచ్చకుం ట్లను పూర్తిగా ఆ పేరు పిలవడం మానేసి వంశ రాజ్‌గా మాత్రమే పిల వాలని విజ్ఞాపనలు వచ్చాయని వాటన్నిటిని క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని, బిసి కమిషన్ పై ఎలాంటి అపనమ్మకం అవసరం లేదని ఆయన తెలిపారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిసి స్థితిగతులను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల గణన తలపెట్టిందని, అనాది కాలం నుండి బీసీలు వివక్షకు గురవుతున్నారని, కుల వృత్తుల వారు ఇబ్బంది పడుతున్నారని, కొంతలో మార్పు వచ్చినప్పటికీ ఇంకా మార్పు రావాల్సిన అవసరం ఉందని, కులవృత్తుల వారు కులాలు చేయడం లేదని, దాంతో వారు ఉపాధి కోల్పోతు న్నారని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని బీసీల అభ్యున్నతికి బిసి కమి షన్ కృషి చేయాలని కోరారు. ఉదయం బహిరంగ విచారణ ప్రారంభానికి ముందు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ బీసీ కమిషన్ బహిరంగ విచారణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి అఫిడవిట్ ఏర్పాటు చేయడంతో పాటు, జిరాక్స్ అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ బీసీ కులాలు, ఉపకులాల సమస్యలను విని పరిష్కరిం చేందుకు ఇప్పటివరకు 5 జిల్లాలు తిరిగిన బీసీ కమిషన్ సంఘాలు, సభ్యులు, వ్యక్తులు అందరికీ అవకాశం కల్పించడం జరుగుతుందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ బీసీ కమిషన్ ప్రజల వద్దకు వెళ్లి బిసిల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వారి అభ్యున్నతికి కృషి చేయడం చాలా సంతోషమని అన్నారు. తన స్వాగతోపన్యాసంలో బీసీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగరాదన్నదే బీసీ కమిషన్ బాధ్యతని, ఈ బాధ్యత నెరవేర్చడానికి తాము ఎంతైనా కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు సమగ్ర కుటుంబ సర్వే పట్ల ఉన్న అపోహలను విడనాడి ఎన్యుమరేటర్లు అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. బీసీలలో ప్రస్తుతం చైతన్యం పెరిగిందని, సమాజంలో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిస్తే వారికి మంచి అవ కాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని, దీంతో బీసీలకు మేలు చేసేందుకు అవకా శం ఉందని, ఈ విషయంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మీలు మాట్లాడారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,నల్గొండ జిల్లా బీసీ సంక్షేమ అధికారి నిజాం అలీ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ అధికారులు అనసూయ, యాదయ్యతో పాటు, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక, మండల వ్యాప్తంగా నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏ ఈ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్, దేశ్‌ముఖి, పిల్లాయిపల్లి గ్రామాలలో11కేవీ లైన్లో మరమ్మతుతోపాటు చెట్ల కొమ్మలు కొట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. పురపాలకంలో మధ్యాహ్నం 1:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పిల్లాయిపల్లి, దేశముఖి గ్రామాలలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

## మట్ట యాదయ్య, మల్లోజు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : హిందూ ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మట్ట యాదయ్య గురుస్వామి, మల్లోజు జగతయ్య గురుస్వామి, చెన్న మోని రాములు గురు స్వామి అన్నారు. ఆదివారం చింతపల్లి మండల పరిధిలోని శబరి కొండ అయ్యప్ప స్వామి సన్నిధిలో మాలాధారణ చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏట కార్తీకమాసం ప్రారంభం కాగానే చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి అయ్యప్ప స్వామి భక్తులు మండల కేంద్రంలోని చింతపల్లి అయ్యప్ప స్వామి సన్నిధిలో, గొడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శబరి కొండపై గురుస్వాములతో మాలలు వేయించుకొని ప్రతినిత్యం స్వామి సన్నిధిలో ఉదయం ఐదు గంటలకే పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అయ్యప్ప భక్తులు 41 రోజులు కఠిన మండల దీక్ష చేపట్టి శబరిమల యాత్రకు బయలుదేరనున్నారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా చింతపల్లి అయ్యప్ప స్వామి సన్నిధిలో చెన్నమోని రాములు గురుస్వామి ఆధ్వర్యంలో 50 మంది వరకు ఇప్పటికే మాలను ధరించారు. అదేవిధంగా గొడకొండ్ల శబరి కొండ అయ్యప్ప స్వామి సన్నిధిలో మట్ట యాదయ్య గురుస్వామి, మల్లోజు జగతయ్య గురుస్వామి ఆధ్వర్యంలో మరో 50 మంది అయ్యప్ప భక్తులు మాలాధారణం ధరించడం జరిగిందన్నారు. మాలాధారణ ధరించిన స్వాము లు గురుస్వాములు సూచించే నియమాలు ఆచరిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తి భావంతో కఠిన దీక్షలు నియమా చారాలు చేపడుతున్నట్టు వారు వివరించారు. మండలంలో అయ్యప్ప స్వాములే కాకుండా, శివ మాలాధారణ స్వాములు, ఆంజనేయ మాలాధారణ స్వాములు సుమారు 300కు పైగా మాలాధారణ ధరించినట్లు గురుస్వాములు పేర్కొంటున్నారు. మాల ధరించిన ప్రతి ఒక్కరు దేవాలయాల పరిరక్షణకు పాటు పడడంతో పాటు, మన హిందూ ధర్మ పరిరక్షణ కాపాడుకోవాలని అయ్యప్ప భక్తులకు సూచిం చారు. అన్యమతస్తులు గ్రామాలలోకి వచ్చి చేసే మత ప్రచారాల పట్ల హిందువులు ఆకర్షితులు కాకుండా, మన హిందూ ధర్మం యొక్క ప్రాధాన్యత గూర్చి వివరించాల న్నారు. ప్రభుత్వం పురాతన దేవాలయాలకు, నూతనంగా నిర్మింప తలపెట్టే దేవాలయాలకు నిధులు వెచ్చించి పునరుద్ధరించాల న్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప సేవా సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు, శబరి కొండ స్వామి సన్నిధి చైర్మన్ కనిగిరి గోవర్ధన్, వేద పండితులు వైద్యుల ప్రవీణ్ శర్మ, అయ్యప్ప స్వాములు కేశగోని పరమేష్ గౌడ్



గురుస్వామి, పుప్పాల వెంకటేశ్వర్లు గురు స్వామి, బాస వెంకటేష్ గురు స్వామి, వీరితోపాటు అయ్యప్ప మాలాధారణ స్వాములు, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఏఐఎఫ్‌డిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

# త్రిపురారం ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు వినతి



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ : త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న ఆల్ఫా లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లపై చర్య తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఏఐఎఫ్‌డిఎస్ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డిఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోతుగంటి కాశి ఏఐఎఫ్‌డివై నల్లగొండ జిల్లా అధ్యక్షులు వస్కుల కిరణ్ మాట్లాడుతూ త్రిపురారం మండల కేంద్రంలో ఉన్న ఆల్ఫా హైస్కూల్ టీచర్ హోంవర్క్ చేయలేదని ఒకటవ తరగతి చదివే విద్యార్థిని కర్ర తీసుకొని వాతలు వచ్చేటట్లు కొట్టడం జరిగిందన్నారు విద్యార్థులపై ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల విద్యార్థులపై దౌర్జన్యాలు తీవ్రంగా ఉన్నాయన్నారు తెలిసి తెలియని వయసులో హోంవర్క్ చేయంత మాత్రాన గుంజిలు తీయించడంతో నడవలేని స్థితిలో ఇష్టం వచ్చినట్టు కొట్టడం దీని విషయమై యాజమాన్యాన్ని తల్లిదండ్రులు అడగగా వెటకారంగా సమాధానం చెప్పడంతో గొడవకు దిగిన తల్లిదండ్రులు ఇప్పుడే కాకుండా ఇట్టి విషయమై పలుమార్లు జరిగిందని స్థానిక మండల ఎంఈఓ రవి నాయక్ తెలపడంతో పాఠశాలకు వెళ్లిన ఎంఈఓ ఈ విషయాలన్నీ నిజమేనని చెప్పారన్నారు విద్యార్థులను కొట్టడం గుంజి తీయించడం స్కూల్ షూ వేసుకోకుంటే 50 రూపాయలు యూనిఫాం లేకపోతే ?100 హోంవర్క్ చేయకపోతే డబ్బులు వసూలు చేస్తున్నారని ఎంఈఓకు విద్యార్థులు తెలిపారన్నారు. ఇట్టి విషయమై ఎంఈఓ జిల్లా అధికారులకు లేఖ రాశాను అన్నారు. ఈ సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు అన్నారు. ఎంఈఓ ప్రైవేట్ స్కూల్ యామాన్యాలకు సపోర్ట్ చేస్తూ విద్యార్థిని విద్యార్థులకు అన్యాయం చేయడం జరుగుతుందన్నారు కూలి నాలీ పనిచేసుకునే బ్రతికే పేదలు తమ పిల్లలకు పై చదువులు చదువుకోవాలని వేలాది రూపాయలు ఫీజులు కడుతున్నారన్నారు అర్హత లేని వారిని టీచర్లుగా పెట్టి విద్యాబోధన చేస్తున్నారన్నారు గతంలో కూడా విద్యార్థుల ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు ఇదే విధంగా 10వ తరగతి బోర్డ్ ఎగ్జామ్స్ ఫీజు 3000 రూపాయలు వసూలు చేస్తున్నాను తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారన్నారు అంతేకాకుండా సరైన వసతులు ఎలాంటి పర్మిషన్ లేకుండా 9, 10వ తరగతి విద్యార్థులకు హాస్టల్ పేరుతో ఛార్జిలు వసూళ్లు చేస్తూ వాళ్ళ ఇష్టం వచ్చినట్లుగా విద్యార్థులను అక్కడే ఉంచుకొని సరైన భోజనం కూడా అందించట్లేదు అన్నారు. ప్రైవేట్ పాఠశాలల హాస్టల్ పర్మిషన్ లేకుండా నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇమ్మానియేల్ ఏఐఎఫ్‌డిఎస్ జిల్లా నాయకులు సుజంధర్ ప్రశాంత్ రమేష్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు.

# అరవింద్ మెడికల్ షాప్, క్లీనిక్‌ను ప్రారంభించిన మాజీ జెడ్పీటీసీ



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన అరవింద్ మెడికల్ షాప్, క్లీనిక్‌ను సోమవారం గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో రాణించాలని అన్నారు. అరవింద్ మెడికల్ షాప్ ప్రొప్రైటర్ అరవింద్ మాట్లాడుతూ మావద్ద అన్ని రకముల బ్రాండెడ్ కంపెనీ మందులు తక్కువ ధరలకు లభిస్తాయని అదేవిధంగా క్లినిక్‌లో కూడా పేషెంట్లకు వైద్య సదుపాయం కలదన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్, స్థానిక మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా, ఊట్లపల్లి మాజీ సర్పంచ్ మదర్ష, స్థానిక నాయకులు రావుల సైదులు(ఆర్.ఎస్)గౌడ్ స్వామి, షేక్ సయ్యద్ మియా, వందనపు లక్ష్మయ్య, వెలుగు వెంకటాద్రి, మునగాల నరసింహ, రావుల నరసింహ గౌడ్ స్వామి, రావుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# పంపిణీకి సిద్ధంగా వేరుశెనగ విత్తనాలు

మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో 20 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఏవో బుంగరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 20 కేజీల బస్తా విత్తనాలు రూ.1,740లని ఈ విత్తనాల పై ఎటువంటి సబ్సిడీ ఉండదని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకొని మునగాల సొసైటీ కార్యాలయానికి వెళ్లి విత్తనాలు తీసుకోవచ్చని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# హరికిషన్ మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు

### జాతీయ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి



మునగాల, మేజర్‌న్యూస్ : సీనియర్ జర్నలిస్ట్ చిల్లం చర్ల హరికిషన్ మృతి జర్నలిస్టు లోకానికి తీరనిలోటని సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో నిర్వహించిన దశదినకర్మకు హాజరై కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుగా, కమ్యూనిస్టు నాయకుడిగా ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై నిత్యం పోరాడుతూ ఆ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలు మరువలేని అని అన్నారు. అనంతరం నేడు నిర్వహించే హరికిషన్ సంతాప సభను విజయవంతం చేయాలని కుటుంబ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గన్నా చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, రాములు శ్రీనివాస్ ధనుంజయ నాయుడు పోకల వెంకటేశ్వర్లు మల్లేశ్వరి, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, చిల్లంచర్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### అధ్యక్షుడు లక్ష్మణ్

## పోలేపల్లి రాంనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా జంగయ్య



చింతపల్లి, మేజర్‌న్యూస్ : సోమవారం పోలేపల్లి గ్రామంలో మాదిగల ఆత్మీయ సమావేశ సన్నాహక సభ, నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొడిదుటీ లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో జరగబోయే మాదిగల ఆత్మీయ సమావేశానికి పార్టీలతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్క మాదిగ బిడ్డ నల్లగొండలో జరగబోయే మీటింగ్‌కు అత్యధికంగా హాజరు కాగలరని పిలుపునిచ్చారు. అలాగే ఎమ్మార్పీఎస్ పోలేపల్లి గ్రామ నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొడిదుటి జంగయ్య మాదిగ, కొడిదుటి శంకర్ మాదిగ, మండల ప్రచార కార్యదర్శి కోడిదూటి జంగయ్య మాదిగ, పాల్గొని నుతన కమిటి ఏర్పాటు చేశారు. పోలేపల్లి ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షునిగా వైపాక జంగయ్య మాదిగ, ఉపాధ్యక్షులుగా అరేకంటి చంద్రయ్య మాదిగ, అలంపల్లి శేఖర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పోలే శివ మాదిగ, కార్యదర్శిగా పోలేపల్లి శంకర్ మాదిగ, గ్రామ పెద్దలు కొడిదుటీ శంకర్ మాదిగ, ఆరేకంటి వెంకటయ్య మాదిగ, వైపాకా అంజయ్య మాదిగ, పోలే చంద్రయ్య మాదిగ, పోలే రాజు మాదిగ పాల్గొన్నారు.

# కార్తిక సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన మండల మహిళలు

## ఉసిరి చెట్టు, తెల్ల జిల్లేడు చెట్టులకు ప్రత్యేక పూజల నిర్వహణ

### సామూహిక వనభోజనాలు చేసిన మహిళలు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని మహిళలు పవిత్ర కార్తీక సోమవారం దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాముననే మేల్కొని దేవాలయాలకు చేరుకొని పవిత్ర కార్తీక మాసంను పురస్కరించుకొని కార్తీక దీపాలను వెలిగించారు. ప్రత్యేకించి మండల కేంద్రంలోని మహిళలు శ్రీశ్రీ పార్వతి సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారాలకు అభిషేకాలు, పంచామృతాభిషేకాలు, లక్ష పుష్పార్చన, గణపతి పూజ, అంగపూజ, అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అయ్యప్ప మాల ధారణ స్వాములు స్వామివారాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు తమ భక్తి గీతాలతో ఆలయాలను మారు మ్రోగించారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి తో పాటు మహిళలంతా కలిసి వనానికి వెళ్లి వనంలో గల తులసి చెట్టుకు, తెల్ల జిల్లేడు చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసిరి చెట్టుకు పూజ చేయడం ద్వారా విష్ణు మహా మూర్తికి, తెల్ల జిల్లేడు చెట్టుకు పూజ చేయడం ద్వారా పరమశివునికి పూజలు చేసినట్లుగా భావించి ఈ రెండు రకాల మహా వృక్షాలకు పూజ చేసినట్లుగా భావించినట్లు వారు తెలిపారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వనభోజనాలను తయారుచేసి స్వామివారాలకు నైవేద్యంగా పెట్టి అనంతరం మహిళలంతా సామూహిక వనభోజనాలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు పన్నాల రమా మల్లారెడ్డి, బద్దం జ్యోతి, మాసిరెడ్డి పూలమ్మ, యాస మంజుల, ఆకుల మమత, యాస సంతోష, సామ మంజుల, కొమురెల్లి సంగీత, యాస జ్యోతి, సామగంగమ్మ, లక్ష్మమ్మ, అయ్యప్ప మాల ధారణ స్వాములు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ఉమ్మడి నల్గొండ జిల్లా మల్కంబ్ క్రీడకు జిల్లా స్థాయికి ఎంపికైన ట్రినిటీ విద్యార్థులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా మల్కంబ్ క్రీడ జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి ప్రాచీనమైన క్రీడ మల్కంబని అన్నారు. ఈ క్రీడ ద్వారా మానసిక, శారీరక దారుఢ్యం, పెంపొందుతుం దని తెలిపారు. ఉమ్మడి నల్గొం డ జిల్లాలో మల్కంబ్ క్రీడను ప్రవేశపెట్టిన ట్రినిటీ స్కూల్‌ను అభినందించారు. అనంతరం మండల విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి ప్రోత్సహిస్తున్నందుకు యాజమాన్యానికి అభినందలు తెలిపారు. సోమవారం నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా మల్కంబ్ క్రీడలో అండర్ 14 విభాగం లో అక్షిత, చిత్రాక్షి, వైష్ణవి, శాన్విత, మోక్షిత, సంస్కృతి, మణి, సాత్విక్, శ్రీ గణేష్ రాదేశ్యామ్,చరణ్ సాయి, కిరణ్ అండర్ 17 విభాగంలో లోహిత, నీర జ, సాత్విక, కీర్తి,వైష్ణవి, ప్రీతి, శరణ్య, శ్రీహర్ష, గణేష్,దీక్షిత, దిలీప్,మణిదీప్. అండర్ 19 విభాగంలో సహస్ర, దిశ, జ్ఞానశ్రీ, హరి, లాస్య,అక్షిత, హేమంత్, సాయి, శశాంక్, అభినవ్, అనీష్, విశాల్, భార్గవ్ ఎంపికల లో భాగంగా ట్రినిటీ విద్యార్థులు 36 మంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్ర మంలో మండల స్కూల్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి బిక్కునాయక్, ప్రిన్సి పల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కేవిబి కృష్ణారావు బాలుర కోచ్ ఏం గోపాల్, ఫిజిక ల్ ఎడ్యుకేషన్ టీచర్ కిరణ్, మహేష్, బాలి కల కోచ్ సుమతి,వినోద పాల్గొన్నారు.







# రాష్ట్రీయ బాల స్వస్థీయ కార్యక్రమం ద్వారా వైద్య పరీక్షలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం ఆర్‌బిఎస్‌కే భువనగిరి టీం-ఏ, బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంను సందర్శించడం జరిగినది. నిర్వహించినారు. పోషక లోపం గల పిల్లలు, రక్తహీనత గల పిల్లలను గుర్తించారు. అంగన్వాడీ టీచర్‌కి, పిల్లల తల్లిదండ్రులకు వారి పిల్లల ఆరోగ్యం గురించి తగు జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డిఐఓ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ మధు, డాక్టర్ వి.ఎస్.మహాలక్ష్మి, ఎంపి హెచ్‌డబ్ల్యుఎఫ్ రాజేశ్వరి, రాజీవ్, కృష్ణ, అంగన్వాడీ టీచర్, ఆయా పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన రేగు సిద్ధులు



రాజాపేట, మేజర్‌న్యూస్ : రాజాపేట మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జానీ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి వారి కుటుంబ సభ్యులను సోమవారం కాంగ్రెస్ నాయకుడు రేగు సిద్ధులు పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగం మధు, గౌలనకొండ బిక్షపతి, గుర్రం శ్రవణ్, కాకల్ల భరత్, గుంటి రాజయ్య, చిన్నం శశి పాల్గొన్నారు.

# రాబోయే సంస్థాగత ఎన్నికలలో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- బడుగు లక్ష్మయ్య**

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాబోయే సంస్థాగత ఎన్నికలలో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య తెలిపారు. చౌటుప్పల మండలం దండు మల్కాపురం గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుర్ర ముత్యాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం స్వీకరించి గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేసే వారే నిజమైన కార్యకర్తలుగా గుర్తింపు పొందుతారని అన్నారు. రాబోయే సంస్థాగత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు పెద్ద సంఖ్యలో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, నాయకులు నరసింహ, జహంగీర్, అయోధ్య, బుచ్చయ్య, నగేష్ యాదవ్, భద్రయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



సూర్య



# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు రేవంత్ రెడ్డి ఖబర్దార్

## లంబాడి హక్కుల పోరాట సమితి, జీవియస్ జిల్లా నాయకులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో అరెస్టు చేయబడ్డ లంబాడి హక్కుల పోరాట సమితి, గిరిజన విద్యార్థి సంఘం నాయకులను తక్షణమే విడుదల చేయాలి. అట్టి అరెస్టులు తీవ్రంగా ఖండిస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాల భూములను లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వ కుట్రను తిప్పి కొడతాం, వ్యవసాయం చేసుకొని బతికే గిరిజనుల భూముల జోలికి వస్తే ఖబర్దార్ బిడ్డ రేపు జరిగే స్థానిక ఎలక్షన్లో మేమెంటో చూపిస్తాను. ఫార్మా కంపెనీ పేర్లతో అగ్రవర్ణ భూములను పక్కనపెట్టి అమాయక ప్రజల భూములను లాక్కోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రవినాయక్, జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్, రాష్ట్ర నాయకులు లింగ నాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ శేఖర్, లవుడా హరిమోహన్ దేవేందర్ నాయక్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో తదితరులు పాల్గొన్నారు. బాధితులకు న్యాయం చేయకపోతే త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం, లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి గిరిజన విద్యార్థి సంఘం.

# వీధి దీపాలు రిపేర్ చేయించిన మున్సిపల్ చైర్మన్



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని స్టేడియం ముందు ఉన్న కరెంట్ స్తంభాలకు ఉన్న కరెంట్ తీగలు చెట్లను తాకుతూ ఎర్త్ లైన్‌కు ఒకదానితో మరొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యి ఎంసిబీలు కాలిపోతున్నాయి కావున వీటీ కాలనీలో, స్టేడియంలో వీధి దీపాలు వెలగడం లేదు. దీనికి లిమున్సిపల్ చైర్మన్ రజిత–శ్రీనివాస్ మున్సిపల్ సిబ్బంది చేత ఆ చెట్ల కొమ్మలు తొలగించి కరెంట్ తీగలకు మెల్టింగ్ పైప్‌లను తొడిగించి మళ్ళీ పునరావృతం కాకుండా చేయించడం జరిగింది అని తెలిపారు.

# జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు



దేవరకొండ, మేజర్‌న్యూస్ : లగచర్ల కుట్రలో అమాయకమైన గిరిజనులను పావులుగా వాడుతున్న బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్‌తో కలిసి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్‌కి ఫిర్యాదు చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

## - ఇనుప స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం పట్టించుకోరూ కథనం పై స్పందించిన విద్యుత్తు అధికారులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని పలివెల గ్రామానికి చెందిన గోసుకొండ మల్లేష్ అనే రైతు పొలంలో గత కొన్నాళ్లుగా 11కె.వి విద్యుత్తు లైన్ ఇనుప స్తంభం ఉండడం వల్ల ప్రకృతి వైపరీత్యాలకు కరెంట్ షాక్ వస్తుంది ఆని సదరు రైతు విలేకర్ల సమావేశంలో అవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంపై ఈనెల 17న సూర్య దినపత్రికలో ఇనుప స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం విద్యుత్తు అధికారులు పట్టించుకోరూ కథనం ప్రచురించింది.వెంటనే స్పందించిన విద్యుత్తు అధికారులు సోమవారం మండల విద్యుత్తు అధికారి నోముల సురేష్ కుమార్ తన సిబ్బందితో వెళ్లి ఇనుప విద్యుత్తు స్తంభాన్ని పరిశీలించారు. ప్రస్తుతం కరెంట్ పోల్‌లు తక్కువగా ఉన్నాయని రాగానే ఒక వారం రోజుల్లో ఇనుప స్తంభం స్థానంలో కొత్త సిమెంట్ విద్యుత్ స్తంభాన్ని వేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలివేల గ్రామం మాజీ వార్డ్ సభ్యులు ఆనగంటి కృష్ణ, లైన్‌మెన్ సిలివేరు లింగయ్య, జేఎల్‌ఏమ్ రమేష్, హెల్పర్లు కోడి పరమేష్, అరవింద్ పాల్గొన్నారు.

# సింగారంలో ఇండ్ల మీద నుండి ఉన్న 11 కేవి విద్యుత్తు లైన్‌తో పొంచి ఉన్న ప్రమాదం

## – ఇటీవల కురిసిన వర్షాలకు తృటిలో తప్పిన పెను ప్రమాదం

## – భయ భ్రాంతులకు గురి అవుతున్న కాలనీ వాసులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామం నార్కట్‌పల్లి రోడ్డుకు ఉన్న కాలనీలో ఇండ్ల మీద నుంచి ఉన్న 11 కెవి విద్యుత్ లైన్‌తో పెను ప్రమాదం పొంచి ఉన్నదని కాలనీ వాసులు మహిళలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు 11 కెవి విద్యుత్తు లైన్ తెగి ఇండ్ల మీద పడడంతో కాలనీ వాసులు బిక్కుబిక్కు అని భయభ్రాంతులకు గురైనారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి ఇండ్ల మీద నుంచి ఉన్న 11 కెవి విద్యుత్ లైన్ మార్చాలని కాలనీవాసులు కోరుతున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ మీద ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలలో ఎక్కడ కూడా లూజు లైన్లు, అరకొర విద్యుత్, అంతరాయం లేకుండా ఉండాలని సదుద్దేశంతో విద్యుత్ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. కానీ మా కాలనీలో ఉన్న లైన్ మార్చలేదని అవేదన వ్యక్తం చేశారు.దానిలో భాగంగా ఇండ్ల మీద నుంచి ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను కూడా మార్చాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశామని తెలుపుతున్నారు. ఇకనైనా జిల్లా, మండల విద్యుత్ అధికారులు పట్టించుకోని ఇండ్ల మీద నుంచి ఉన్న 11 కెవి విద్యుత్తు లైన్ వెంటనే మార్చి ప్రాణాలను కోరుతున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆదేశాలతో కొత్తగా నాటిన విద్యుత్తు స్తంభాలకు విద్యుత్తు లైన్ వేసి కాలనీలలో వెలుగులు నింపాలని వేడుకుంటున్నారు.

# ముత్యాలమ్మ అమ్మ వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

## శాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : కార్తీక మాసం సందర్భంగా నందికొండ మున్సిపాలిటి హిల్ కాలనీ డౌన్ పార్కు వద్ద ఆలయ నూతన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాసం వనభోజన కార్యక్రమం సందర్భంగా నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముత్యాలమ్మ (కాళికాదేవి) అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం హిల్ కాలనీ ముత్యాలమ్మ అమ్మవారి నూతన కమిటీ ఆహ్వానం మేరకు దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ కోటిరెడ్డి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అమ్మవారి ఆలయం నందు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,నందికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రమేష్ జి,డాక్టర్ అజ్మీరా కేశవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు మంజుల జనార్ధన్,ప్రధాన కార్యదర్శి మంద రఘువీర్(బిన్నీ), కోశాధికారి సభావత్ చంద్రమౌళి నాయక్,ఆలయ కమిటీ సభ్యులు, బొట్టు శ్రీను, కాటూ కృష్ణ,స్టీరింగ్ కమిటీ సభ్యులు మద్రిపూడి శ్రీనివాస్, మాయకోటి శంకర్, చెరుపల్లి శ్రీనివాస్(వాసు), నాగార్జున, చెవుల ఎల్లయ్య యాదవ్, వెంకటేశ్వర్లు గౌడ్, సత్యనారాయణ, పి.యోహాను,పూజారులు మోహన్ గౌడ్, నారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయంలో 5వ రోజు సన్మానం కార్యక్రమం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నల్లగొండ కేంద్ర గ్రంథాలయంలో ఐదో రోజు సోమవారం గ్రంథాలయ సంస్థలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, వయోజన విద్య అధికారి నర్సింహ రెడ్డి, సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ హాజరయ్యారు. నరసింహారెడ్డి, పి.నాగేశ్వరావు, వేణుగోపాల చార్యులు గ్రంథపాలకులు, యం. నిర్మాలా దేవి, కట్టా నాగయ్య, యం. రాజేష్, బి.శ్రీనివాస్ తదితరులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.



# అక్రమ ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

## ధరావత్ రాజు నాయక్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఫార్మా కంపెనీల పేరుతో లంబాడీల భూములు లాక్కోవడానికి వ్యతిరేకంగా “ఛలో లగచర్ల” సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ధరావత్ రాజునాయక్‌నాయక్ ముందస్తు అరెస్ట్. కొడంగల్ నియోజకవర్గ గిరిజన లంబాడీల భూములను ఫార్మ కంపెనీల పేరుతో నిర్బంధంగా గుంజు కోడాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యంలో ఛలో కోడంగల్ పిలుపునిచ్చిన సంద ర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్‌ని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయడం పట్ల అలాగే అర్ధరాత్రి రాష్ట్రవ్యాప్తంగా ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా వారిని విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీల భూములను గుంజుకోవడం అక్రమంగా ముమ్మాటికి లంబాడీల హక్కులను కాలరాయడమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజక వర్గంలో లంబాడీలకు రక్షణ లేకుండా పోయిందని అరెస్ట్ చేసిన లంబాడి రైతులను వెంటనే విడుదల చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమవు తామని రాజు నాయక్ నాయక్ పిలుపునిచ్చారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అన్నదాన పోషకులు భోగ మణిరత్నం సాధన దంపతులచే ప్రారంభించారు. అన్నదాత పోషకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వాములకు అన్నప్ర సాద వితరణ చేయడం వారికి ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీర్వాదాలు తమపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మాచర్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శి రవ్వ సంతోష్, డైరెక్టర్లు జంగం సురేష్ రెడ్డి, వర్కాల శ్రవణ్ కుమార్, రచ్చ ఉపేందర్, నల్లంకి శేఖర్, టేకుల దామోదర్, డాకోజి శశికాంత్, జెల్ల రామ్, వనం రాఘువేంద్ర తదితర సభ్యులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జన సభను విజయవంతం చేయండి

## జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టండి

## అంబేద్కర్ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాటం

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 01 న జరిగే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఎస్సివర్గీకరణ పోరాటసమితి సూర్యాపేట జిల్లా కోకన్వీనర్ గంట యాకూబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మాలల సింహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరింవారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ మాలలు ఐక్యంగా ఉండి పోరాటానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎస్సి ఐక్యతకోసం మాలమహానాడు రాష్ట్ర అధ్యలు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్ర నేటికి 20రోజులు చేరిందని అన్నారు. రాష్ట్రంలో మాలలు తక్కువగా ఉన్నారని మాట్లాడడం సరైనది కాదని అన్నారు. మాలల సమస్యల కోసం ఎక్కడ సభలూ పెట్టిన అధికసంఖ్యలో పాల్గోనాలని కోరారు.దలితుల్లో ఉపకలాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారని వారందరికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మండల అధ్య గంట సందీప్, ఉపాధ్య జానీ, శేఖర్, నాగేష్,మల్లయ్య, దిలీప్, సుధాకర్ తదితరులు పాల్గోన్నారు.

# ఉపయోగించక.. పాత'బడి'పోతున్నాయ్



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : శాలిగౌరారం మండలంలోని రామంజపురం, తుడి మిడి, రామగిరి, బచ్చువారిగూడెం, చిత్తలూరు బీసీ కాలనీలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల భవనాలు నిరుపయోగంగా ఉన్నాయి. పిల్లలు రావడం లేదని ఇక్కడి బడులను ఎత్తివేయ డంతో పక్క భవనాలు వృధాగా మారాయి. కొన్నేళ్లుగా వీటిని నిరుపయోగంగా ఉంచుతున్నారు. ఈ భవనాలు అసాంఘిక కార్యక్రమాలకు కేంద్రంగా మారుతున్నాయి.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ఇందిరా మహిళాశక్తి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : స్వశక్తి మహిళ సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇందిరా మహిళా శక్తిని ప్రభుత్వం అమలు చేస్తోందని శాలి గౌరారం ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రం లోని మహిళా సమాఖ్యలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ కార్యక్రమం సంద ర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశనికి ముఖ్య అతిథి ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ సంఘాలలో లేని మహిళలను సంఘాల్లో చేర్పిం చడం, లోన్స్, ప్రమాద భీమా గురించి, బ్యాంకు లింకేజ్, చేయించాలన్నారు. శ్రీనిధి ద్వారా గేదెల, కోళ్లు పెంపకం లోన్స్ గురించి ఎంపీడీవో మాట్లాడరు. తెలంగాణ సంబరాలు నవంబర్ 14 నుండి డిసెంబర్ 9 వరకు 10 గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు కూడా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం జానకి తదితరులు పాలుగోన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో గ్రామ పంచాయతీ మోటార్ల సమస్యకు పరిష్కారం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటిమామిడి, వెలగల గూడెం గ్రామ పంచాయతీల మోటార్లు గత కొన్నాళ్ళుగా విద్యుత్తు సమస్యతో మోటార్లు చెడి పోవుతున్నాయి. దీంతో రెండు గ్రామాల ప్రజలకు మంచి నీళ్ళు సమయానికి రాకపోయి ఇబ్బందులకు గురైనారు. ఇట్టి విషయాన్ని స్థానిక మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కొత్త విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ను తన నిధులతో మంజూరు చేయించారు. అట్టి కొత్త ట్రాన్స్‌ఫర్‌ను సోమవారం రెండు గ్రామాల నాయకులు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు రెండు గ్రామ పంచాయతీ మోటార్లు సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపే హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీకటి మామిడి తాజా మాజీ సర్పంచ్ తాటికొండ సైదులు, ఉప సర్పంచ్ పోలగోని ప్రకాష్, వెలుగులగూడెం తాజా మాజీ సర్పంచ్ సురిగి చలపతి, లైన్ మేన్ వేణు, హెల్పర్ అద్దంకి వెంకన్న, తీర్పారి ఆంజనేయులు, తీర్పారి వెంకటేశ్వర్లు, పోలగోని లింగస్వామి, పోలగోని సైదులు, తిరుపారి రాజు, పోలగోని రాజు, దాం సైదులు, బక్క ధర్మయ ఎంపల్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.



# పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



నకిరేకల్, మేజర్‌న్యూస్ : నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకి చెందిన గుడిపాటి రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుడంగా వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆదేవిదంగా నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన బచ్చుపల్లి రవీందర్ రావు అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# బెస్ట్ అవేలేబల్ స్కీం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

## పాలడుగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పెండింగ్‌లో ఉన్న 175 కోట్ల రూపాయలు విడుదల చేయాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారికి వినతిపత్రం ఇస్తున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కంభంపాటి శంకర్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి నరేష్.

# బెస్తలకు న్యాయం జరగాలి

## గుండు వెంకటేశ్వర్లు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మీ రంగు నల్లగొండకు వచ్చిన సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించడమైనది. సత్కరించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు సంఘం బెస్త సంఘం జిల్లా అధ్యక్షులు బి.సి. యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్న కుమార్ బిజెపి నాయకులు బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మంగలిపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# రుద్రునికి రుద్రాభిషేకం నిర్వహిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాతగుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గోడకొండ్ల మాజీ సర్పంచ్ అంగిరేకుల విజయ గోవర్ధన్ నూతన గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, గోపాల్, శ్రీకాంత్, భాస్కర్, పెరక సంఘం నాయకులు, బంధువులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# రేషన్ షాపులను తనిఖీ చేసిన ఎమ్మార్వో మహేందర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రేషన్ షాపులలో తహసిల్దార్ మహేందర్ రెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల బియ్యం పంపిణీ విధానాన్ని పరిశీలించారు. పిడిఎస్ బియ్యం పంపిణీదారులకు సక్రమంగా చేరుతుందా అని రికార్డులను పరిశీలించారు. మండలానికి సంబంధించి ప్రతిరోజు షాపులను పరిశీలించి సంబంధిత నివేదికను కలెక్టర్‌కి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

## ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణలో మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇస్తానన్న పథకాలు అమలు చేయడంలో అన్ని రంగాల్లో విఫలమయ్యిందని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. సోమవారం కొండ మల్లేపల్లిలోని పాల శీతలీకరణ వసతి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చదువుకునే పిల్లల దగ్గర్నుండి పండు ముసలి వాళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అందర్నీ మోసం చేసిందని, మహిళలకు ఇస్తానన్న 2500, కల్యాణలక్ష్మిలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వలేదని, పెంచిన పెన్షన్లు అమలు చేయలేదని, రైతు రుణమాఫీ చేయలేదని, వడ్ల కొనుగోలులో 500 బోనస్ పక్కన పెడితే వడ్లు కొనే పరిస్థితి లేదని, ఇలా చెప్పుకుంటూ పోతే ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే విఫలమైందన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇల్లు నేలమట్టడం చేయడం సమంజసం కాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తెలంగాణ తెచ్చుకున్నామని, తెచ్చుకున్న తెలంగాణలో గత పది ఏళు అభివృద్ధి చేసుకున్నాము. పొరపాటున కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, తెలంగాణ ప్రజలు మల్ల కేసీఆర్‌ను కోరుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతిలో కూరుకుపోయారని, కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను పీడిస్తున్నారని ఆరోపించారు. ఏడాది కాకముందే వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబరాలు చేసుకుంటామని అనడం విడ్డూరమన్నారు. అన్ని రంగాలలో వైఫల్యం చెందిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మొహం పెట్టుకొని సంబరాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్దిశెట్టి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, బోడ యాదగిరి, శేఖర్, మేకల వెంకటయ్య, అయోధ్య, సాలాం, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమం

## పలువురు ప్రముఖులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో హిల్ కాలనీ డౌన్ పార్కు వద్ద శ్రీ ముత్యాలమ్మ(కాలికాదేవి) అమ్మవారిని నల్గొండ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి దర్శించారు. సోమవారం దేవాలయం నూతన కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం వనభోజనం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముత్యాలమ్మ అమ్మవారిని కర్నాటి లింగారెడ్డి దర్శించి నాగార్జునసాగర్ లోని రెండు కాలనీలలో నివాసం ఉంటున్న అందరికీ మంచి జరగాలని ముక్కులు చెల్లించారు.వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శా లువాతో ఘనంగా సన్మానించారు.వారితో పాటు అనుముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,పదవ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు,9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,ఐదవ వార్డు కౌన్సిలర్ రమేష్, ఒకటవ వార్డు కౌన్సిలర్ మంగత నాయక్,విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్ గౌడ్,అడ్వకేట్ వినోద్,బీసీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్, రిటైర్డ్ జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రాజు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు పార్టీ, సీనియర్ నాయకులు ఉంగరాల శ్రీను తదితరులు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పరిసర ప్రాంతాల నుంచి స్వామి మాల ధారణ ధరించిన స్వాములు అమ్మవారిని దర్శించుకున్నారు. స్వామి నామస్వరనతో ఆలయంలో మారుమోగింది.అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కర్నాటి లింగారెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో దేవాలయాలని దర్శించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మంజుల జనార్ధన్,ప్రధాన కార్యదర్శి మందరఘువీర్(బిన్నీ), కోశాధికారి సభావత్ చంద్రమౌళి నాయక్,ఆలయ కమిటీ సభ్యులు, బొట్టు శ్రీను,కాటూ కృష్ణ,స్టీరింగ్ కమిటీ సభ్యులు మర్రిపూడి శ్రీనివాస్, మాయకోటి శంకర్, చెరుపల్లి శ్రీనివాస్(వాసు), నాగార్జున, చెవుల ఎల్లయ్య యాదవ్, వెంకటేశ్వర్లు గౌడ్, సత్యనారాయణ, పి.యోహాను,పూజారులు మోహన్ గౌడ్, స్వతంత్ర బాబు నారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హాలియాలో మాల సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

హాలియా, మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పోరాట సమితి హాలియా మండలం మాల మహానాడు జిల్లా సీనియర్ నాయకులు నామ లింగయ్య హాజరు కాగా రెడ్డి మల్ల సురేష్. మండలి చెన్నయ్య ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మన్ గోలి సైదులు హాజరై మాట్లాడుతూ భవిష్యత్తు కాలంలో మాలలకు విద్యపరంగా ఉద్యోగాలపరంగా రాజకీయపరంగా. వెనకబడిపోయే అవకాశాలు ఎక్కువ ఉన్నందున. మన హక్కుల కోసం ఎస్సీ వర్గీకరణను, 29 జీవోను వ్యతిరేకిస్తు పెద్ద ఎత్తున డిసెంబర్ 1 తారీకున హైదరాబాద్ మాలల సింహగర్జనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్లు, రేఖల సైదులు, తెలగమల్ల యాదగిరి, సురేష్ చెన్నయ్య గోపాల్, వాసు, కోటయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

